# యేసు ఎన్నుకున్న పండ్రెండుమంది శిష్యులలో పురుషులే తప్ప ఒక్క స్త్రీ కూడా లేదు ఎందుకు?

**Key Term**
**"The Twelve"**
**Points to Disciples or Tribes or Jesus?**

**సూచన నెరవేర్పు!**

యేసు ఎర్పరుచుకున్న శిష్యులు పురుషులై వుండుటకును, కేవలం పండ్రెండు మందే వుండుటకును, వారుకూడా యూదులై వుండుటకును గల ముఖ్యకారణము:

వారుందరూ " నూతన ఇశ్రాయేలుకు" సూచనగా వున్నారు. ఇట్టి సూచనను నెరవేర్చు నిమిత్తము ఆయన బానిసలలో నుండి, స్త్రీలలోనుండి, అన్యులలోనుండి తన శిష్యులను ఏర్పరచుకొనలేదు. ఇట్టి ఏర్పాటు ప్రేక్షకులకు సమతుల్యమైనదిగా వున్నది. యేసు కావాలనే యూదులలో నుండి పండ్రెండుమంది పురుషులను తనకు శిష్యులనుగా ఏర్పాటుచేసికొని వారు అద్భుతాలు, ఆశ్చర్య కార్యాలు, అరణ్యములో పరలోకపు స్వస్థతలు, కొండమీద ప్రసంగాలు, దురాత్మశక్తులను జయించుట వంటివి అనుభవించేలా చేసాడు. ఈ దృశ్యము మనకు పాతనిబంధనలో 12 గోత్రాల ఇశ్రాయేలు ప్రజలు 40 సంవత్సరాలు అరణ్య ప్రయాణములో దేవుని అద్భుతాలను ఎలా అనుభ వించారో అనే వృత్తాంతమును జ్ఞాపకము చేయుచున్నది. ఇట్టి ప్రక్రియలో యేసు తన పరలోకపు దైవత్వాన్ని బయలుపరుస్తూ ఒక నూతన ఇశ్రాయేలును స్థాపించాడు. దానికి ఆయనే నాయకుడుగా వుంటూ వారికి సరిక్రొత్త ఆజ్ఞలను యిచ్చి తన స్వరక్తముతో వారిని నూతన నిబంధనకు వారసులుగా చేసాడు.

**ఆత్మపూర్ణులైన పరిచారకులేగాని అధికారము చెలాయించే సేవకులు కారు**

కేవలం ఆ పండ్రెండు మంది శిషుల్యకే కాక నేడు స్త్రీలు కూడా దేవున కృపావరములతో యేసును సేవించేవారుగా వున్నారు. యేసు తన పండ్రెండుమంది శిష్యులను ఎన్నడూ "సంఘకాపరులు" అని "నాయకులు" అని పిలువలేదు. ఆయన వారిని దాసులని స్నేహితులని పిలిచాడు. అధికారము కొరకు ప్రాకులేడే అన్యులవలె వుండవద్దని ఆయన వారిని హెచ్చరించాడు (మార్కు 10:42-45). పౌలు, సీల, బర్నబా, అంద్రొనికు, యూనియా వలె పండ్రెండు మంది శిష్యులు కూడా అపోస్తలులుగా పిలువబడినారు. (ఒన్ పేజర్ గమనించండి) స్త్రీ నాయకత్వమును గూర్చి బైబిలులో ఎదైనా ఒక మంచి ఉదహరణ చూపించగలవా? యేసు పునరుత్థానమైన 50 రోజులు ఒక గొప్ప సంఘటన జరిగి